315654

Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 19-1-43 * No. 257

మూడు నెలలలో స్వతంత్ర భారత ప్రభుత్వస్థాపన: చైనా రష్యాలతో రూజ్‌వెల్టు కలసి పనిచేయవలెను.

అంబేద్కరు ఆగ్రహం

కాంగ్రెసు మస్లింలీగు రాజకీయాల ఖండన

పూనాలో రనెడె మృతవార్షిక సభలో వ్రసంగం

పూనా, జనవరి 18:—

నేడు సాయంకాలమున పూనాలో గోఖ్లే హాలులో దక్కను సభవారి యేర్పాటు ప్రకారము బి. ఎస్. కామతుగారి అధ్యక్షతకింద స్వర్గీయ మహాదేవ గోవిందరనెడే గారి 101 వ మృతవార్షిక దినము నుజరుపుటకు ఒక బహిరంగసభ జరిగినది. ఆసభలో రాజప్రతినిధి కార్యసంఘసభ్యుడు డాక్టరు బి. ఆర్ అంబేద్కరుగారు ఉపన్యసించుచు నిట్లు నెన్నిరి.

"ఇపుడు యిండియా రాజకీయములలో యేర్పడినఅవష్టంభనమునుమనము తొలగించుటకును మనము ముందుకు సాగిపోగలుగుటకును స్వర్గీయరనెడిగారి రాజకీయ సిద్ధాంతమొక్కటిమాత్రమే మనకు సహాయము చేయగలదని నేను మనః పూర్వకముగా నమ్ముచున్నాను.

అవష్టంభనకు కారణము

నేడు రాజకీయములలో మనస్థానమేది? ఈ స్థానములో మనమెందుకున్నాము? మన దేశములో భారతజాతీయ కాంగ్రెసుమహాసభ యేర్పడి యాభయి యేళ్లకంటె పైచిల్చుశాలమేయైనది. మొదట మితవాదులు దీనికిసూత్రధారులుగా నుండిరి. తరువాత రాజకీయ సంస్కర్తలు (రాడికల్సు) దీనిని వశపరచుకొనిరి. నేడు దేశములో రాజకీయములో సంపూర్ణమైన అవష్టంభనము యేర్పడినది. మన దేశములో సాంఘికములలో యిప్పటికిని మిక్కిలి ప్రాచీనమైన పద్ధతినే ప్రజలనుసరించుచున్నారు. ఈ అవష్టంభనమున కిదియే కారణమని నేను తలచుచున్నాను. సంఘములలోని యేర్పాటులలో సంఘ నిర్మాణములోను చాల లోపములున్నవి. అందువలన సమతూకము తొలగిపోయినది. భారము మితిమీరినది. దీనిలో మిక్కిలి గొప్పమార్పులు జరుగవలెను అట్టి మార్పులు జరుగకుండానే దీనిమీద ఆధారపడి రాజకీయ సంస్కరణములను చేయుటకెవరును అంగీకరింపజాలరు. సంఘసంస్కరణములో మనదేశీయులు రనెడేగారివిధానము ప్రకారము పకాలములో పనిచేసియుండిన యడల యీ అవష్టంభనము కలిగియేయుండదు. రాజకీయ నాయకులు సంఘ సంస్కరణమును పూర్తిగా నిరసించిరి. నిర్మూలన పద్ధతుల నవలంబించిరి.

బాధ్యతను మరొకరివైమోపడం

"బ్రిటిషువారివల్లనే యీ అవష్టంభనము కలిగినది" అని తమ సంతృప్తికొరకు కొందరు వాదించుచుందురు. బాధ్యతను యితరులమీద మోపుటవలన వీరికి చిత్తశాంతి కలుగును గనుక వీరిట్టి భావములను కలిగియుందురు. బాధ్యతనుండి తప్పించుకొనగోరు వారి మనఃప్రవృత్తి యీరీతిగానే యుండును. కాని దీనివలన నిజస్థితిమారదు. మనకు రాజకీయంగా సంపూర్ణస్వాతంత్ర్యం

(4 పేజి చూడుము)

ట్రిపోలీకి నూరుమైళ్లలో బ్రిటిషు సేన

లిబియాలో అతిశీఘ్ర పురోగమనము

అష్టమసైన్యం మిసురాటాను దాటిపోయెను

లండను, జనవరి 18:—

లిబియా పడమటిభాగము ట్రిపోలీటానియాలో బ్రిటిషుసేన బ్యూగటునుండి 80 మైళ్లు ముందుకుపోయినది. ఇంకొక వందమైళ్ల ప్రయాణముచేసిన ట్రిపోలీని చేరకొనగలదు.

దక్షిణముగా నున్న ఎడారి మార్గమును పట్టి బ్రిటిషుసేన, కోస్తాలో మిసురాటాలో నున్న జర్మనుసేననుదాటి ట్రిపోలీని సమీపించుచున్నది. ఇన్నాట కోస్తామార్గమును చేరుకొనినచో మిసురాటాకు రెండు వైపుల వత్తిడి ఏర్పడును. మిసురాటాలోని శత్రుసేన ఇక సేమియు చేయజాలదనియే చెప్పవలెను.

జర్మనులు ట్యూనీసియాలోనికి పారిపోదురా?

ట్రిపోలీలోనైనను శత్రువు యుద్ధసన్నద్ధుడగునా లేక ట్రిపోలీటానియాను పూర్తిగా ఖాళీచేసి దక్షిణట్యూనీసియాలోని స్ఫాక్సు-గేబ్సు ప్రదేశములోని తమ సేనలను కలసికొను నిమిత్తం వడివడిగా పారిపోవునా అను సంగతి త్వరలో తేలగలదు. ట్రిపోలీటానియా దక్షిణ ట్యూనీసియాలు ప్రక్కప్రక్కన ఉన్న ప్రదేశములు.

ట్యూనిసియాలోని మిత్రమండలి సేనలు స్ఫాక్సు-గేబ్సు ప్రదేశములో ప్రవేశించకముందుగా ట్రిపోలీటానియాలోని జర్మను సేన ఆ ప్రదేశములో ప్రవేశించుట కొంత పరకైనను జర్మనులకు లాభకరము. ఉత్తర ఆఫ్రికాలోని వారిసేనయంతయు ఒకచోట కేంద్రీకరింపబడినట్లగును.

ఎల్ అలామీన్ పద్ద యుద్ధములో శత్రువు వెయ్యిఫిరంగులను కోల్పోయెను. కనుక అతనికి తేగినన్ని ఫిరంగులు లేవు. ఇప్పుడు జంజెనుండి వెనుకకుపోవు అతని సేనలకు బ్రిటిషు విమానములవల్ల హింసతప్పుటలేదు.

శత్రువు పగటిపూట యుద్ధముచేసి రాత్రిపూట పిలైనంతశీఘ్రముగా వెనుకకు తగ్గుచున్నాడు.

బ్రిటిషుసేన సెడడాను బీర్‌టలాను ఆక్రమించి ఇప్పుడు గాబ్‌బీర్ దూఘానులో నున్నది.

రెండు శత్రు సప్లయినావలు మధ్యధరా సముద్రములో ముంచబడినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు.

బర్లిన్‌పై మళ్లీ దాడి

పెద్ద బరువుబాంబులు వేయబడెను

లండన్, జనవరి 18:—

నిన్న రాత్రి పరుసగ రెండోరోజున అనేక 4 ఇంజన్ల బ్రిటిషు బాంబర్లు బర్లిన్‌పై దాడి గావించెనని అధికార ప్రకటన తెలుపుచున్నది. జర్మనులకు యెక్కువ సంఖ్యలో రాటవిమానాలు యుండెను. వెన్నల ప్రకాశములో బ్రిటిషు బాంబర్లు తమ బరువు బాంబులను, చిచ్చు బాంబులను బర్లినులో లక్ష్యాలమీద పడవేసెను. 4 మరి 8 వేల పౌనుల బరువు బాంబులు కూడా మన విమానాలు వేయవలెను. బ్రిటిషు మూలమున పెద్ద మంటలు చెలరేగెను. మనవి 22 బాంబర్లు తప్పిపోయినవి.

లండన్‌పై శత్రువిమాన దాడి

4 విమానాలు కూల్చబడెను

లండన్, జనవరి 18:—

ఈ వాళ వేకువఝామున లండనులో మరొక హెచ్చరిక వినిపింపబడెను. సుమారు 60 శత్రువిమానాలు దాడిలో పాల్గొన్నవి. విమానఘ్న శతఘ్నులు శత్రు విమానాలపై ప్రేల్చబడెను. నేటి శత్రువిమానదాడి అల్పమైనదిగా నుండెను. కొద్ది శత్రువిమానాలు దక్షిణఇంగ్లాండులోపల స్థలములమీద దాడిసలిపెను. వాటి ముఖ్యలక్ష్యము లండను పట్టణమై యుండెను. లండను రక్షణలు శత్రువిమానాలను చిక్కగా ప్రతిఘటించి 4 శత్రు విమానాలను కూల్చెను.

చిట్టగాంగులో పాఠశాలల మూత

చిటగాంగు, జనవరి 19:—

చిటగాంగుమీద జపాను విమానముల దాడులు తరుచుగా జరుగుచున్నందున ఆయా పాఠశాలల అధికారులు చిటగాంగు పట్టణములోని ఉన్నత పాఠశాలలు హైస్కూలుల నన్నిటిని తాత్కాలికముగా మూసివేసిరి. పెట్రిక్యులేషను పరీక్షకు దరఖాస్తులనుపంపదలచిన విద్యార్థులకు మామూలుగా జరిపెడు సెలక్షను పరీక్షను జరుపలేదు. మొత్తమువీద వారి అర్హతలను వెనుకటి పరీక్షల ఫలితములనుబట్టి వారు దరఖాస్తుపెట్టుటకు అనుమతి నిచ్చిరి. ఇతర స్థలములలోని హైస్కూళ్లలో చేర గోరిన విద్యార్థులకు ఎమర్జెన్సీ ట్రాన్సఫరు సర్టిఫికెటులు నిచ్చిరి. (అ. ప్రె.)

పూనాజిల్లాలో ఆహార పదార్థముల రేషనింగు

పూనా, జనవరి 18:—

పూనాజిల్లాలోని మునిసిపాలిటీలలోను పూనాకిర్కి కంటోనుమెంటులలోను నివసిస్తున్న ప్రజల కందరికిని బియ్యము, జొన్నలు మొదలగు ధాన్యములను, కందులు, పెసలు మొదలగు అవసరములను, సరిగా లభించునట్లు చేయుటకు పూనాజిల్లా మేజస్ట్రేటు ఒక రేషనింగు విధానమును సిద్ధపరిచెను. (అ. ప్రె.)

ఈ అవకాశమును జారవిడుచుట అపజయమును కోరి తెచ్చుకొన్నట్లగును

భారత సమస్య అమెరికాకు అగ్నిపరీక్ష యని ఒక అమెరికా ప్రముఖుని హెచ్చరిక

న్యూయార్కు, జనవరి 18:—

అమెరికాలో పుష్‌రోవిల్సను ప్రొఫెసరుగానున్న ఫ్రెడరిక్కు మూమను గారు "టైము" అను పత్రికలో "భారతదేశమును ఉద్ధరించుట" అను శీర్షికను ఇట్లు వ్రాసిరి:—

రూజ్‌వెల్టుకు ఒత్తిడి

రాబోవు 8 మాసములలోగా భారతదేశములో తాత్కాలిక స్వతంత్రప్రభుత్వమును ఏర్పాటుచేయవలెను. ఈ స్వతంత్ర భారతప్రభుత్వము బ్రిటిష్ సామ్రాజ్యములోను, మిత్రమండలి రాజ్యాలతోను అవిచ్ఛిన్నమైన అవినాభావసంబంధముగల స్వాతంత్ర్య సమానరాజ్యముగా ఉండవలెను. అటువంటి ఏర్పాటును భారతదేశములో చేయుటకు చైనా అధిపతులను రష్యా అధిపతులతోను కలిసి అమెరికా ప్రెసిడెంటు సంప్రతించవలెను. భారతదేశములోని సంక్షోభమును శాంతింపజేయుటకు మిత్రరాజ్యములు యీ మధ్యవర్తిత్వమును వహించవలెను. ఈరీతిగా చైనాప్రభుత్వంతోను రష్యాప్రభుత్వంతోను సంప్రదించవలసినదని అమెరికాలోని ప్రజలందరును అమెరికను ప్రెసిడెంటుకు ఒత్తిడి కలుగజేయవలెను.

అపజయాన్ని కోరి తెచ్చుకొనుట

ఈ తరుణంలో భారతదేశ సమస్యను పరిష్కరించుటకై పూనుకొననిలెడల యీ యుద్ధంలో మనము అపజయమును ఆహ్వానించినట్లగును. ఈ తరుణములో భారతదేశ సమస్యను మనము పరిష్కరించినయెడల విజయమును సాధించగలము. మనము లోకానికి బోధించెడి ప్రజాస్వాతంత్ర్యధర్మమును కార్యాచరణలో వర్తింపజేయగలమని లోకానికి ఋజువుచేసినవారమగుదుము. ప్రజాస్వామ్య సూత్రములనే అనుసరించి ప్రపంచములోని రాజ్యములన్నియు ప్రభుత్వము సాగించవలెననే ఏర్పాటు నేటినుండియు చేసినవారమగుదుము. మనసత్సంకల్పమునకు భారతదేశ వ్యవహారసమస్య అగ్నిపరీక్షగా నుండగలదు. ఈ వ్యవహారంలో మనము వ్యర్థులమైతే మనమాటకు ఇక విలువ ఉండదు. భారతదేశసమస్యను పరిష్కరిస్తేనే మన అమెరికనుజాతి సజీవంగా నిలువదగిన సార్థకత్వమును అర్హతను పొందగలదు.

మిత్రమండలిలో చేరిన అమెరికనులకు యీ వ్యవహారమును పరిష్కరించగల సంకల్పబలమున్నూ, శక్తిసామర్థ్యమున్నూ తగినట్టి ప్రజ్ఞయున్నూ లేకపోలేదు. మావవునకు జన్మహక్కు అయినటువంటి దానిని ప్రసాదించుటకై అభయహస్తము నీయగలము.

చక్కని అవకాశం సద్వినియోగం కాలేదు

చికాగోలోని "యూనిటీ" అను మరొక పత్రికలోకూడా భారతదేశ సమస్యను గూర్చి ఒకవ్యాసము యీ క్రిందిరీతిగా ప్రకటింపబడెను.

క్రిప్సు రాయబారముయొక్క పర్యవసానమునుగూర్చి తలపోసినప్పుడు ఎవరైనను చింతింపకమానరు. భారతదేశసమస్యను పరిష్కరించుటకై ఇటువంటి దివ్యమైన తరుణము సద్వినియోగము కాకపోవుట చాలా విచారకరము. బ్రిటిషుప్రభుత్వము చక్కని సద్భావముతో నిండైన ఔదార్యంతో సులభంగా భారతదేశానికి స్వాతంత్ర్య ప్రదానం చేసియున్నట్లయితే అందులో చాలా అమోఘమైన ప్రభావం ఉండేది. బ్రిటిషువారట్టి మాట సులభంగా అనవచ్చు.

"ఇదిగో మీకుస్వాతంత్ర్యంఇస్తున్నాము. మీ స్వతంత్రప్రభుత్వమును వెంటనే ఏర్పాటు చేస్తున్నాము. బ్రిటిషు సామ్రాజ్యాధికారమునేది ఇంతటితో తొలగిపోవుచున్నది. ఈ యుద్ధంలో విజయమునుసాధించుటకై మాకు మిత్రరాజ్యంగా మా పోంకమీద బ్రిటిషు సామ్రాజ్యానికి మిత్రరాజ్యంగ భారతదేశం చేరి ఉంటుంది." అని బ్రిటిషువారు స్పష్టంగా, సులభంగా భారతజాతికి చెప్పియుండవచ్చును. ఆవిధంగా మిత్రమండలి కూటంలో భారతదేశం చేరుటకు నిర్ద్వంతరంగా అంగీకరిస్తుంది.

మిత్రమండలితో చైనారాజ్యం ఏవిధంగా అవిచ్ఛిన్న స్నేహబంధము కలిగి ఉంటున్నదో భారతదేశముకూడా అదే విధంగా స్థిరమైన మైత్రితో వ్యవహరించగలదు. ఇప్పుడున్న సంబంధంకంటె యెక్కువ సంబంధ బాంధవ్యములో ఇండియాకు మిత్రరాజ్యాలతో ఉండగలవు. అట్టివి ఆసంభవమని ఎవరైనను శంకించగలడా?

భన్సాలే ఆరోగ్యం

వార్ధా, జనవరి 18:—

డాక్టరు భన్సాలేగారికి ఇంకను 15 దినముల వరకు ద్రవాహారమే ఇవ్వబడు ననియు ప్రాశన జరిగినపిమ్మట వారికూకంఠ పౌనులువృద్ధి యైనదనియు, వారిఆరోగ్యం తృప్తికరముగ వున్నదనియు ప్రకటింపబడినది.

భారతసమస్య-చైనాచిరాకు

లండను, జనవరి 18:—

చైనాలో ఇండియా ప్రభుత్వపు ఏజంటుగానున్న సర్ జఫ్రుల్లాఖానుగారు నేటి రాత్రి లండను రేడియోలో ఇట్లు ప్రసంగించిరి.

చైనాయొక్క బలం కెక్కు చెదరలేదు. రవ్వంతియినా క్షీణించలేదు. చైనాకు అధిపతిగా చాంగ్‌కైషేకు ఉన్నంతవరకూ జపానువారికి చైనా లొంగిలోబడుట అసంభవం. భారతీయుల కోరికల యెడల చైనావారికి చాలా ఆదరాభిమానం కలదు. భారతదేశము త్వరితంగా స్వాతంత్ర్యమును పొందుటలేదని చైనావారు చీకాకు చెందుచున్నారు. చైనాయున్నూ భారతదేశమున్నూ యీ రెండు పెద్దరాజ్యములున్నూ యీ యుద్ధసమయంలోను, యుద్ధానంతరమున్నూ ఏకమై నిలువబడవలెనని చైనా కోరుచున్నది. ఆసియాఖండ భవిష్యదభ్యుదయమును నిర్ణయించుటకు యీ రెండు రాజ్యములును కలిసి కృషి చేయవలెనని కోరుచున్నవి. యుద్ధములో విజయమునుసాధించిన పిమ్మట బ్రిటిషుసామ్రాజ్యములోని యితరరాజ్యాలతో సరిసమానమైన స్వతంత్ర రాజ్యంగా భారతదేశము స్వాతంత్ర్యమునుపొందగలదు.

స్వీడనుకు దండయాత్ర భయము

స్టాకుహోం, జనవరి 18:—

స్వీడను ప్రధాని హాన్సను నేడిచట ఉపన్యసించుచు స్వీడనువై ఇతరరాజ్యములు దండయాత్ర జరుపవచ్చుననియు, అట్లు జరిగిన దేశరక్షణకు ప్రతిపౌరుడు తోడ్పడవలసి యుండుననియు ఉద్బోధించిరి. శత్రువులు కుట్రవన్ని ఇందులకు విరుద్ధమగు ఉత్తరువులను వ్యాపింపజేయవచ్చుననియు అట్టి ఉత్తరువులను ఎవరు పాటింపరాదనియు హెచ్చరించిరి.

కాంగ్రెసు ధనం

వశపరచుకొన బొంబాయి ప్రభుత్వము చర్చ

నాశికు దోపిడి వివరాలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 18:—

బొంబాయిలో బాచరాజు కంపెనీవారికి బొంబాయి దొరతనమువారు నేడు క్రి. లా. స. చట్టముకింద నిటుల ఒక నోటీసు పంపిరి.

"భారతకాంగ్రెసుసంఘమువారి తాలూకు 70000 రూపాయిలు మీవద్ద నున్నవని మేము నమ్ముతున్నాము. ఆ సంఘమువారు సంయుక్తరాష్ట్రములలో నేతలపూరు జిల్లాలో హిందూస్తాను చక్కెరమిల్లుల కంపెనీవారివద్ద యీధనమును దాచిరి. ఈ కంపెనీకి మీరు మేనేజింగు యేజెంటులు గనుక మీవద్దనుండి యీ మొత్తము వసూలు చేయబడును."

నాసికులో దోపిడులు -

నాసిక, జనవరి 18:—

నిన్నను నాసికలో ప్రజలు చాలదుకాణములలో దోపిడులను జరిపిరి. చక్కెర, సిగరెట్లు, నెయ్యి, కూరపొడి, ధాన్యములు, బట్టలు మొదలైనవాటిని వీరు తీసుకొనిపోయిరి. వీటిని తీసుకొనిపోవుచుండగా కొంతమంది స్త్రీలను పురుషులను పోలీసువారు అరెస్టుచేసిరి. నేడు అల్లరులు జరుగలేదుగాని దుకాణదారులు నేడు దుకాణములను తెరువలేదు. పోలీసువారును సైనికులును వీధులలో కావలికాయుచున్నారు.

భారత గ్రామపరిశ్రమల సంఘ కార్యాలయంలో సోదా

వార్ధా, జనవరి 18:—

వార్ధాలో మగనువాడీలోనున్న భారత గ్రామపరిశ్రమల సంఘమువారి కార్యాలయమును నేడు పోలీసువారు సోదాచేసిరి. ఆచార్య జే. సి. కుమారప్పగారు వ్రాసిన వకవ్యాసముయొక్క టైపుచేయబడిన ప్రతులను తీసుకొనిపోయిరి.

నిప్పుపెట్టినందుకు అరెస్టు

ఆస్టీగ్రామములో వక యింటికి ఆగస్టు నెల 16 వ తేదీని యెవరో నిప్పుపెట్టిరి. దీనినిమిత్తము వార్ధాలో వకయువకుని నేడు పోలీసువారు అరెస్టుచేసిరి.

సర్ రామస్వామి

యుద్ధమంత్రివర్గ సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చెదరా?

సిలోనుకు కార్మికులు- ఢిల్లీ సమాలోచనలు

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 18:—

లండనులో యుద్ధ మంత్రివర్గమునందు ఇండియాతరఫున సభ్యుడుగానున్న సర్ రామస్వామి మొదలియారుగారు ఆసభ్యత్వానికి రాజీనామా యిచ్చి ఏప్రెలు కూసంలో బహుశః ఇండియాకు తిరిగి వస్తారనిన్నీ, వారికి ఆరోగ్యస్థితి భాగా లేనందున మరి ఇతరకారణాలవల్ల వారు తిరిగి వస్తారనిన్నీ ఢిల్లీలో వదంతులు కలవు.

ఇండియాప్రభుత్వపు హోంమెంబరు పదవిలోఉన్న మాక్సువెల్లుగారి స్థానే రామస్వామి మొదలియారుగారు రావచ్చుననిన్నీ ఆయనకు ప్రచురణశాఖా వ్యవహారంకూడా ఒప్పజెప్పబడునని న్నీ మరొక వదంతికలదు. వారు తిరిగి వ్యాపారశాఖా సభ్యత్వమునే వహించి యస్. ఆర్. సర్కారుగారికి ఆహారపదార్థశాఖావ్యవహారమును ప్రత్యేకంగా విడిచిపెట్టెదరనిన్నీ మరొక వదంతికూడా కలదు. ఆహారవస్తుశాఖా వ్యవహారములు అంతకంతకు ఇటీవల విస్తరించుటవల్ల దాని కొక ప్రత్యేకశాఖగా చేయవలసిన ఆవశ్యకత కన్పించుచున్నది. ప్రచురణశాఖకు ఒక ప్రత్యేకసభ్యుడు ఉండవలెనా లేక, ఆ వ్యవహారశాఖనుకూడా హోంమెంబరుగారే నిర్వహించుచుండవలెనా, అనే విషయమై నిశ్చయమేదియు జరుగలేదు.

సింహళమునకు కార్మికులు

ఖండాంతర భారతీయ వ్యవహారశాఖాధికారులున్నూ ఇండియాలోనున్న సింహళ ప్రభుత్వప్రతినిధియగు జయతిలకగారున్నూ ఢిల్లీలో సమావేశమై చర్చలు సాగించుచునే యున్నారు. రేపుకూడా చర్చజరుగవచ్చును. ఈ చర్చల పర్యవసానము వలన వ్యవహారకమిటీవారికి నిశ్చేదింపబడవలెను. కాని యీ చర్చల పర్యవసాన నిర్ణయము లింకను నిరూపింపబడలేదు. వలస వ్యవహారకమిటీ సోమవారం సమావేశము కాగలదు.

భారతదేశమునుండి కార్మికజనంసింహళమునకు పంపబడవలెనని సింహళ ప్రభుత్వం కోరుచున్నది. లండనులోనున్న బ్రిటిషు వలసరాజ్యాల కార్యాలయాధికారులు యీ కోరికను ఆమోదించుచున్నారు. యుద్ధావసరములను బట్టి ఇండియానుంచి సింహళమునకు కార్మిక జనులు ఎక్కువగా పంపబడవలెనని చున్నారు కాని, సింహళములోని భారతీయులకు అచటి సింహళవాసులతో సమానమైనహక్కు స్వాతంత్ర్య సౌకర్యములను కలుగజేయవలసినదిగా సింహళ ప్రభుత్వమును ఒత్తిడి చేయుటకు బ్రిటిషువలస రాజ్యశాఖాధికారులు పూనుకొనుటలేదు. కాని సింహళప్రభుత్వమంత్రులు యీ విషయంలో కొంచెం ఉత్సాహకరమైన జవాబును ఇచ్చినట్లుగా కన్పించుచున్నది సింహళమునకు బియ్యమును ఏవిధముగా సప్లయిచేయవలెనని ఇండియాగవర్నమెంటు అనుమతించెనో అదేవిధంగా సింహళమునకు ఇండియానుంచి కార్మికజనాన్ని పంపించుట విషయంలో కూడా, వలస నిబంధనలను సడలించుటకు ఇండియా గవర్నమెంటు అనుమతించగలదు. ఇండియానుంచి కార్మికజనాన్ని సింహళమునకు పంపిస్తే అచటవారి భవిష్యద్భద్రతకు ముందుగా బాధ్యతలను చేయు విషయమై అభయహస్తమును ఆనీగారు అడిగి తీసికొనగలరనే ఆశ అంతగా కన్పించుటలేదు

దేశభాషలపత్రికల సంఘసభ

బొంబాయి, జనవరి 18:—

రేపు మధ్యాహ్నము 3 గంటలకు బొంబాయిలో భారతభాషల వార్తాపత్రికల సంఘము కార్యనిర్వాహకుల అవసరసభ జరుగును. పత్రికలకు కావలసిన కాగితముల సప్లయిలో తిరిగి 100 కి 75 వంతున త్గ్గించబడునని యిటీవల యిండియా గౌరవతనము వారు చేసిన ప్రకటనను గురించి వీరు ఆలోచించెదరు.

స్టాక్‌హోము, జనవరి 18:—

జర్మనీలో సైన్యమున చేరేజనుల సంఖ్య చాలా తగ్గిపోయినందున యిపుడు జర్మనులు యూదులను సగం యూదులనుకూడా సైనికులుగా చేర్చుకుంటున్నారని వార్త వెలువడుచున్నది.

ప్రకటన

మా పామిడి ఆయిలుమిల్లు తరపున ఇంతవరకు కాసంశెట్టి నారాయణస్వామి శెట్టిగారు వ్యాపారము జరుపుతూ వుండిరి ఇప్పుడు ఆయన మావద్ద విరమించుకున్నారు. ఆయన స్థానమున కె. రాధాక్రిష్ణయ్యగారిని నియమించినాము. ఇకముందు అనగా ది 18-1-1943 తేదీలు నుండి మా పామిడి ఆయిలుమిల్లు వ్యాపారములు యావత్తు రాధాక్రిష్ణయ్యగారు జరుపుతూ వుంటారు గనుక మా పామిడి ఆయిలుమిల్లుతో వ్యాపారములు జరుపు వారందరు పై విషయమును గమనించి రాధాక్రిష్ణయ్యగారితోనే వ్యాపారములు జరుపవలెను. కాసంశెట్టి నారాయణస్వామి శెట్టిగారు యిక పైన అనగా ది 18-1-1943 తేదీలు నుండి ఏమైనా వ్యాపారములు జరిపితే మాకు సంబంధము కాని జవాబుదారీ కాని లేదని స్పష్టముగా తెలుపుకొనుచున్నాము. ఇట్లు,

తల్లం గోవిందప్ప శెట్టి,
ఆయిలుమిలు, పామిడి (అనంతపురం జిల్లా)
హెడ్డాఫీసు: కర్నూలు, 18-1-43.

నోటీసులు

మద్రాసు కార్పొరేషను, జనరల్ స్టోర్సు

కార్పొరేషన్ జనరల్ స్టోర్సుకు ఇనుపసామాను, ఇంజనీరింగు టూల్సు, మెటల్సు, చిల్లరసామాను మొదలైనవాటికి టెండర్లను ది 18-1-1943 సోమవారం సాయంత్రం 3 గంటలవరకు పంపవలసినదిగా 1-1-1943 న ఆంధ్రపత్రికలో ప్రకటన సందర్భమున నిర్ణయించినమాదిరిన టెండర్లను పంపుటకు, పైన తెల్పిన తేదీ మార్చబడినదనియు, వ్యవధి ది 28-1-1943 గురువారం సాయంత్రం 3 గంటలవరకు పొడిగింపబడినదనియు టెండర్లు పంపదలచినవారికి ఇందు మూలముగా తెలియజేయడమైనది.

రిప్పన్ బిల్డింగ్సు, మద్రాసు, 18-1-1943. } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు

బళ్లారి కాపురస్తులు, వర్తకులు, వైశ్యులు, బపయ్యగారి కుమారుడు, దాదాపు 29 సం॥ వయస్సు గల్గి, పోలా వెంకయ్య నామధేయుడైన నేను ఇందు మూలముగా యెల్లరకును, ప్రత్యేకముగా యిందుతో సంబంధము గలవారికిని తెలియజేయునదేమనగా అనంతపురంజిల్లా తాడిపత్రిలో "పోలా వెంకటరత్నంశెట్టి, వెంకయ్యశెట్టి" అను పేరను జరుగుచున్న ఒక వ్యాపారముతో నా కెట్టి సంబంధమునూ లేదు. ఆ వ్యాపారం జరుగుచున్నట్లుగా, ఒక దావా సందర్భంలో నాకు తెలియపర్చబడినది. దాంట్లో నాకెట్టి హక్కుగాని, వాటాగాని, ప్రసక్తి గాని ఎన్నడును లేదు. దానితో నాకెట్టి సంబంధం గానిలేదు. అందులో నేనెన్నడును పనిచేయలేదు. ఆ పేరుగా దేనైనదో, అట్లు నా పేరుతో వ్యవహరించవలసినదిగా నేనెవ్వరికిని అధికారము యివ్వలేదు.

బళ్లారి, 11-1-43. } (సం.) పి. వెంకయ్యశెట్టి,

ఆర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:

1. అభ్రకభస్మము (అమృతతుల్యం)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవని)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు నిజాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 19:—		1-0 కం.
పవరను 1-కి	(టోకు ధర)	48-4-0
పవరను 1-కి	(చిల్లర ధర)	48-8-0
పెట్లా బంగారు	(తులం)	66 2-0
గోల్డు మోహరు తులము 1-కి		65-7-0
సీమవెండి తులము 100-కి	(కిడి)	100-12-0
వెండి తులం	1-కి	1-0-3

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య శు॥ చతుర్దశి 1943 సం॥ జనవరి 20 బుధవారం

బు॥ చతు ప 1-19 పున పూర్తి వర్జ్యం సా 5-55 మొ 7-30 కు.

శు॥ పూర్ణిమ జనవరి 21 గురువారం

గు॥ పూ ప 3-28 పున ఉ 7-22 వర్జ్యం సా 4-18 మొ 5-59 కు.

ఆంధ్రపత్రిక

1943-వ సం॥ జనవరి 19 తేది మంగళవారము

బ్రిటిషు పెట్టుబడులు

ఈ దేశమునందలి రైల్వేల కొరకాంగ్లదేశమున గావింపబడిన ఋణములలో కొన్నిటిని తీర్చివేయ దలచితిమని భారతప్రభుత్వమువారు గావించిన ప్రకటన ఆంగ్లదేశంనందలి ఋణములను త్వరితముగ తీర్చివేయుటకు ప్రభుత్వమువారిటీవల ననురించుచున్న విధానమున కనుగుణముగనే యున్నది. ఆరువత్సరముల క్రిందట, ఈ దేశము, బ్రిటనునందు దీర్చవలసిన స్టర్లింగు ఋణముల మొత్తము పౌ 38 కోట్లవరకును వ్యాపించియుండెను. దీనిపై భారత ప్రభుత్వము సాలీనా చెల్లింపవలసియున్నవడ్డీయే, దేశీయాదాయమున కొన్నికోట్లను దిగమింగు చుండెను. అదృష్టవశమున, గత నాల్గు వత్సరములలోను, ఈ దేశము గావించిన యుద్ధ సప్లయిలకొరకు బ్రిటను చెల్లింపవలసివచ్చిన మొత్తములనుండి ఈ ఋణములలో చాల భాగము గత వత్సరమే తీర్చివేయబడెను. మిగిలిన ఋణములనుగూడ పది దినములక్రిందనే చెల్లించివేసిరి. ఈ రైల్వేల కొరకును, మరికొన్ని ఇరత ప్రత్యేక కార్యములకొరకును గావింపబడిన ఋణములును దప్ప ఆంగ్లదేశమున బ్రిటిషుచలామణిలో నీ దేశము దీర్చవలసిన ఋణములెవ్వియును లేవు. ఈ ఋణమైనను పదికోట్ల పౌనులకంటె తక్కువే గాని ఎక్కువగాదు. దానిలో నిపుడుదీర్చెదమని ప్రభుత్వమువారు ప్రకటించిన రైల్వేల తాలూకు ఋణ మొత్తము పౌ 2 కోట్లు. ఇదిగాక మరి పౌ 1.11 కోట్ల రైల్వే ఋణపత్రములను ఒకవత్సరములోగా తీర్చివేసెదమని గూడ భారతమంత్రి నోటీసు నొసగెను.

దీనివలన, రైల్వేలపై నున్న ఋణభారముగూడ తొలగి, వానిపై ప్రభుత్వము వారికి పూర్తి యగు స్వామ్యతసిద్ధించును. కాని ఇపుడు నోటీసు ఒసగబడిన రైల్వేలు గాక ఎం. ఎస్. ఎం. మొదలగు మూడు పెద్ద రైల్వేలును, మరికొన్ని చిన్న రైలుమార్గములును గూడ ఇంకను బ్రిటిషు కంపెనీల పరిపాలనయందే యున్నవి. వానిపైన ఆంగ్లదేశమున, ఒకకోటి పౌనులవరకును ఋణము గలదు. ఈఋణమునుగూడ దీర్చుటకు ప్రభుత్వమువారిపుడే యేల నోటీసు నిచ్చియుండలేదో దురూహ్యముగ నున్నది. బ్రిటను, భారతదేశమున కిపుడింకను చాల మొత్తమును చెల్లింపవలసియున్నది. పై ఋణముల తీర్చిన పిదప, ఈ సంవత్సరారంభమునకు, బ్రిటను భారతప్రభుత్వమునకు రు 360 కోట్లవరకు నొసగవలసియున్నది. భారతప్రభుత్వమువారింకను బ్రిటనుకొరకీ దేశమున వారమున కనేకకోట్లు వెచ్చించుచున్నారు. అందుచే బ్రిటను ఇవ్వ దేలుచున్న మొత్తము వారమునకు రు 7.5 కోట్ల చొప్పున నింకను పెరుగుచున్నది. అట్టిచో, మిగిలిన రైల్వేలపై ఆంగ్లేయుల పెట్టుబడుల తీర్చివేయుటకు వెంటనే నోటీసు నెందు కొసగలేదో దురూహ్యముగ నున్నది.

బ్రిటను భారతదేశమునకు ఇవ్వ దేలుచున్న మొత్తముల సర్దుబాటు చేసుకొనుటకు ఈఋణముల తీర్మానము పద్ధతి కొంతవరకు వినియోగించిన విషయము నిజమే. కాని ఈ ఋణములు గూడ ముగియవచ్చుచున్నవి. కనుక ఇకమీద నీ 'నిలువ'ల నద్వినియోగ మొనర్చుకొను ఇతర మార్గములను ప్రభుత్వమువారాలోచింపవలసియున్నది. అందుకు, ఆంగ్లదేశీయ వర్తకసంస్థలును, పారిశ్రామికులును ఈ దేశమున గావించిన పెట్టుబడులను, కొనివేయుట, కొంతవర కుపయోగపడవచ్చును. ఇట్టి పెట్టుబడులు పరిమాణము పౌ 24 కోట్లవర కుండునని ఇదివరకు అంచనా వేయబడెను. సంగ్రామారంభవత్సరములలో బ్రిటను అమెరికాకు సొమ్ము చెల్లింపవలసి వచ్చినపుడు, బ్రిటను ఆ దేశమునందలి బ్రిటిషు పెట్టుబడుల స్వాధీనపరచుకొని అమెరికా ప్రభుత్వమున కిచ్చివేసెను. ఈ దేశముపట్ల గూడ నట్టి పద్ధతి ననుసరించుట కాక్షేపణ యుండగూడదు.

వివేకోదయం

ముఖం మీద కోపం వచ్చి ముక్కుకోసుకు నేవాళ్లున్నారా? ఉన్నారు. దక్షిణదేశంలోని 'ఆత్మగౌరవవాదులకు' దేవుడిపైనా, కులకట్టుబాట్లపైనా, పూర్వాచారాలపైనా, అగ్రజాతులపైనా కోపం వచ్చింది. ఒడలెరుగని కోపంవల్ల యుక్తాయుక్త పరిజ్ఞానం నశించింది. ఈ నెలలో నేలంలో జరిగే 'ఆత్మగౌరవ'సభలో అరవ సాహిత్యానికి మణిపూస లనదగిన 'కంబరామాయణం' 'పెరియపురాణం' మొదలైన ఉత్తమగ్రంథాలను బహిరంగంగా తగలబెట్టటానికి సభా సమావేశకర్తలు నిశ్చయించారు. ఈనిర్ణయం ఒక్క నేలం పౌరులకే గాక, తమిళ దేశంలోని సాహితీపరులకూ, సభ్యజనులందరికీ ఏవగింపు కలగజేసింది. 'ఆత్మగౌరవవాదు'ల అమానుష సంకల్పాన్ని పెద్దలనేకులు నిర్దాక్షిణ్యంగా ఖండించారు. అంతటితో, బుద్ధిపరారు చిత్తగించిన 'ఆత్మగౌరవవాదుల'లో చిట్టచివరకు వివేకోదయమైంది. తమిళ సాహిత్యాన్ని దహించేదామన్న ప్రయత్నం ఇప్పటికి వీరు విరమించుకున్నట్టు తెలుస్తున్నది: సంతోషం. 'ఆత్మగౌరవ'వాదుల అవివేకం వెనుకటికి భగవంతుడి పేరు విన కూడదని చెవులకు గంటలు కట్టుకు తిరిగిన ఘంటాకర్ణుని ఇతిహాసాన్ని జ్ఞప్తికి తేకమానదు. ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోటానికి అవలంబించవలసిన విధానాలివి కావనీ, ఇట్టి చర్యలు సంఘంలో తమపైన మరింత వెగటునూ, జుగుప్సనూ జనింపచేయటానికి మాత్రమే తోడ్పడగలవనీ ఇంతటనైనా వీరు గ్రహించారని నమ్ముతున్నాం.

మద్రాసులో ఐ. సి. యస్, పరీక్షలు

మదరాసులో ఐ. సి. ఎస్. పరీక్షలు 17 తేదీనుండి పరశువాకంలోని ముత్తయ్యా చెట్టి హైస్కూలునందు జరుగుచున్నవి. ఫిబ్రవరి 13 వరకు జరుగును. మదరాసులో జరుగుటకు యిదియే ప్రథమము. 25 గురు అభ్యర్థులలో 24 గురు వచ్చిరి.

లెనినుగ్రాడు ముట్టడి బగ్గమైనది

పరిసరములనుండి శత్రువు పారిపోయెను

డానెట్టునదిని దాటిన రష్యనులు

కామెన్స్కులో పోరుచున్నారు

మాస్కో, జనవరి 18:—

లెనినుగ్రాడు నగరమునుండి బయలుదేరిన రష్యనుసేన నగరము చుట్టునున్న శత్రురక్షణలలో 9 మైళ్లదూరం జొరబడిరి. 25 మైళ్ల దూరమున లడోగా సరోవరతీరమున నున్న మ్గా లెనెల్ బర్గును పట్టుకొనిరి.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్ గ్రాడువద్ద తమకుచేకూరిన ఈ విజయమును రష్యనులు ప్రత్యేక ప్రకటన ద్వారా వెలువరచిరి. రెండు రష్యను సేనలు నీవానదికి పడమరనుండియు తూర్పునుండియు విజృంభించి ఈ విజయమును సమకూర్చుకొనెను. సిన్యావినో రైలుస్టేషను వాటికి పట్టుపడినది. 4 జర్మను డివిజను లపజయముపాలై 13 వేలమంది సైనికులను కోల్పోయెను. 1260 మంది జర్మనులు ఖైదీలుగా చిక్కిరి.

శత్రుసేనలవల్ల లెనిన్ గ్రాడుకు ఏర్పడిన ముట్టడి ఈ విజయఫలితంగా భగ్నమైనదని యు ప్లూయెలెన్ బర్గు తమ వశమైనదనియు రష్యను ప్రకటనలోకలదు.

లడోగాసరస్సుకు దక్షిణమున యుద్ధము కొనసాగుచున్నట్లు జర్మనుప్రకటన తెలుపుచున్నది.

లెనిన్గ్రాడు ప్రాముఖ్యము

రష్యాముఖ్యపట్టణమగు మాస్కో తరువాత రష్యాలో పెద్దపట్టణము లెనిన్ గ్రాడు. ఇది మంచి రేవుపట్టణము కూడను.

వరోనెజు రంగం

వరోనెజురంగ దక్షిణభాగమున డానెట్టు నదినిదాటి పడమర గావచ్చి ఒకరష్యనుసేన వరోనెజు రాష్ట్రపు రైలుమార్గమున మిల్లెరోవోకు దక్షిణమున కామెన్స్కు పట్టణమును ఆక్రమింపనున్నది. కామెన్స్కు రైలు స్టేషను దానివశమైనది. ఈ పట్టణము రాష్ట్రపుకు 80 మైళ్ల ఉత్తరము.

వరోనెజురంగ ఉత్తరభాగమున వరోనెజు రాష్ట్రపు రైలుమార్గమునగల కాంటిమిరావ్కానుండి వాల్యూకీని త్రికూలాలా కృతిగానున్న రష్యనుసేన మరికొంతదూరము సమీపించెను. వాల్యూకీకి యూక్రేనులోని గొప్ప జర్మను కేంద్రమగు ఖార్కోవు 70 మైళ్లదూరము మాత్రమే. 1255 మంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరి. వరోనెజు రంగంలో ఇటీవల రష్యను విజృంభణము ప్రారంభమైనప్పటినుండి ఇంతవరకు ఖైదీలైన శత్రుసైనికుల సంఖ్య 31 వేలకు తగ్గదు. రష్యను ఫిరంగులను కొనివచ్చు శకటములు మంచుగడ్డలమీద నిరాటంకముగా నడవగలవి.

వరోనెజు రంగ దక్షిణభాగమున యుద్ధమునుగురించి రాయిటరు ప్రత్యేకవిలేఖరి వివరణ:—

"మిల్లెరోవోను ఇంత త్వరగా తాను కోల్పోవలసివచ్చునని శత్రువు అనుకొనలేదు. ఇచ్చట శత్రువుకొప్పసేనను ఉంచెను.

వారాషిలావ్గ్రాడు బ్రాంచి రైలుమార్గ ప్రాముఖ్యం

మిల్లెరోవో ప్రదేశమునుండి నైరుతిగా వారాషిలావ్ గ్రాడుకుపోవు బ్రాంచి రైలు మార్గముమాత్రము ఇంకను శత్రువు చేతిలోనే యున్నది. అది రష్యనులవశమైనచో యూక్రేనులోని డానెట్టునదీప్రాంతములో ప్యాక్టరీల ప్రదేశములో జొరబడుటకు వీలగును. ఇచ్చట బొగ్గు విశేషంగా దొరుకును. ఇటు నైపునుండి రాష్ట్రపుకును ఉపద్రవము యెక్కువగును.

వరోనెజు - రాష్ట్రపు రైలుమార్గమున, మిల్లెరోవోకు దక్షిణమున గల కామెన్స్కుకు 15 మైళ్లతూర్పున కాలిత్వెన్స్కుయాలోను కొంత రష్యను సేనకలదు. ఇంకను తూర్పున ఒరాడినాల్ సాల్సెలములు ఇదివరకే పట్టుపడినవి."

శత్రుసేనలను విడతీయు ప్రయత్నం

వరోనెజురంగ ఉత్తరభాగమున యుద్ధమునుగురించి రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలిపినవివరములు:—

"ఇచ్చటినుండి ఖార్కోవును చేరుకొను దృఢసంకల్పముతో కాంటిమిరావ్కానుండి రష్యనులు వాల్యూకీవంకకు బయలుదేరిరి. ఈ ప్రదేశములో వరోనెజుకు 50 మైళ్ల దక్షిణమునున్న కరోటచాను స్వాధీనపరచుకొనిరి. రాష్ట్రపునుండి ఖార్కోవుకు పోవు రైలుమార్గములను చేదించి రాష్ట్రపులోని శత్రుసేనలకు మధ్య సంబంధములేకుండ జేయుటకు వారిప్రయత్నము.

జపాను ఊరుకోదు

పసిఫికు మిత్రమండలి సేనాని హెచ్చరిక

న్యూగినిలో మిత్రసేనల పురోగమనం

లండను, జనవరి 19:—

నైరుతి పెసిఫికులో మిత్రసేనల కార్యాలయమునుండి యీ క్రింది ప్రకటన గావింపబడెను.

కిల్లర్టన్ అగ్రమును వేపాయింటును మనసేనలు ఆక్రమించెను.

బిస్మార్కు సముద్రంలో 8000 టన్నుల జపానీయ రవాణా నావయొకటి మన బాంబరుచే ముంచబడెను.

బ్లేమీ సేనాని హెచ్చరిక

జపాను ఆస్ట్రేలియానువాళనంచేయునట్లు గావించిన బెదరింపును నెరవేర్చుకొనేందుకు మిత్రబలం హెచ్చుకముందే సర్వయత్నములు చేయవచ్చునని నైరృతి పసిఫికులో సేనాని సర్ థామస్ బ్లేమీ గారు ఆస్ట్రేలియనులకు ఒక హెచ్చరికను యీవారాళ బ్రాడ్కాస్టుచేసిరి. మిత్రసేనలు ముందుగా జపానుపై దెబ్బతీయుటకు బలమును చేకూర్చుకొన్న తప్ప జపాను ఊరుకోదని వారు చెప్పిరి. పాపువాలో తప్పించుకొనేందుకు మార్గములేక చిక్కుకొనియున్న జపానుసేనను మిత్రసేనలు హతమార్చుచున్నారని చెప్పిరి.

జపానీయులు బహుశా పోరునొసగెదరు

పాపువాలో తమ తుది స్థావరమగు సానాంధాను రక్షించుకొనేందుకు జపాను సేనలు కడపటి మనిషి మిగిలేవరకు బహుశా పోరాడెదరని ఎంచబడుచున్నది. ఆస్ట్రేలియా దండయాత్రకు అనువైయుండు మోర్స్బీరేవుపట్టుకనే ఉద్దేశ్యంతో జపానువెనుక కొన్ని సైలక్రిలం 15 వేల సైన్యమును దింపియుండెను. అందులో మిగిలిన సేనలు యిపుడు సానాంధాదావద్ద నొక త్రికోణాకారమైన ప్రదేశములో చిక్కుకొని పోయియున్నవి. ఒక వైపు 3 మైళ్ల విశాలమునకు సముద్రతీరము కలదు. ఆకోణమునకు మరి రెండు అగ్రములందు టారాకెనా, కిలర్టన్ అగ్రముకలదు. ఈ కిలర్టన్ అగ్రమును యిపుడు మిత్రసేనలు ఆక్రమించెను. దుర్గమముగానుండిన ఒక శత్రుస్థావరమును మనసేనలు పట్టుకొనగల్గినతరువాత పురోగమనం వీలైనది.

బాబాలురేవులో శత్రునావలపై బాంబులు

అమెరికను గాలికోటవిమానాలు లిబరేటరువిమానాలు అనేకఅలలుగావెళ్లి న్యూగినీలో జపానీయుల బలమైన స్థావరములపై ప్రతిరోజు 10 దాడులు సాగిస్తున్నవి. విమానాశ్రయాలు రేవులు శత్రునావలపై మనబరువుబాంబర్లు బాగా దెబ్బతీసి ఎక్కువ నష్టం కలిగించెను.

సోమవారం ఉదయమున రాబాలు రేవుపై మూడుగంటలసేపు దాడి జరిపెను. మొత్తంమీద 20 వేల టన్నుల 5 శత్రునావలకు నష్టం కలిగెను. రేవు విమానాశ్రయం తగులబడెను. రాబాలులో యిటీవల కొన్ని వారాలలో సుమారు 190000 టన్నుల శత్రునావలు నష్టపరుపబడెను.

అల్లరుల వలన నష్టపడిన సంయుక్త రాష్ట్రాలు

సహాయమునకు పండిత మాలవ్యాగారి విజ్ఞప్తి

కాశీ, జనవరి 19:—

పండిత మదనమోహన మాలవ్యాగారు నేడిటుల ఒక విజ్ఞప్తిని ప్రకటించిరి.

"కొన్ని నెలలనుండి దేశమునందంతటను జరుగుచున్న అల్లరుల సందర్భములో పెక్కుమంది దుర్మార్గులు సంయుక్తరాష్ట్రములలో తూర్పుజిల్లాలలోను వీరారులో కొన్ని జిల్లాలలోను చాలమంది ప్రజల యిళ్ళలో దోపిడులను జరిపిరి. చాలయిళ్లను తగులబెట్టిరి. అందువలన వేలకొలది ప్రజలు తమ సర్వస్వమును కోలుపోయిరి. కేవలము నిరాధారస్థితిలో నున్నారు. తుంటరులు చాలచోట్ల పండిన పంటలను దోచుకొనిరి. కోతకు సిద్ధముగానున్న చేలను నాశముచేసిరి. సామాన్యప్రజలును రైతులును మాత్రమే కాకుండ వర్తకులు జమీందారులు మొదలైన ధనికులు పెక్కుమంది కూడ యీ దురాగతములవలన అధికమైన దైన్యస్థితిలో నున్నారు. యీ అల్లరులలో చాలమంది చనిపోవుటవలనను చాలమంది చెరసాలలలో నుండుటవలనను చాల కుటుంబములలో యిపుడు ధనార్జనము చేయువారొక్కరునుకూడ లేరు. ఈ కుటుంబముల వారికి అన్నవస్త్రములనిచ్చి పోషించువారెవ్వరును లేరు. శీతకాలము వచ్చుటచే వీరికి చలిబాధ మరింత అధికమైనది. చాలమందికి కట్టుకొనినబట్ట వక్కటే తప్ప మారుబట్టలేదు. వీరి కందరికిని వెంటనే ఆహారపదార్థములను బట్టలను సమకూర్చవలెను. వీరు మరలకుటీరములనైన కట్టుకొనుటకు కావలసిన కలప మొదలైనవాటినిగూడ వీరికి సమకూర్చవలెను. రైతులకు విత్తనములను సప్లయిచేయవలెను. దీనికి చాలాధనము కావలెను. గనుక దేశీయులందరును యీ నిధికి ధనమును పంపగోరెదను." (అ. ప్రె.)

కొత్త తమిళ దినపత్రిక

మధురై, జనవరి 18:—

"తంతి" అను కొత్త తమిళదినపత్రిక ప్రారంభోత్సవం యీవారాళ మధురలో శ్రీ కే. విశ్వనాథయ్యరు హిందూసహాయ్య సంపాదకులచే జరుపబడెను. పత్రికలకు కాగితము దొరుకుట కష్టమగుచున్న యీ రోజులలో కొత్త దినపత్రికను శ్రీ ఆదిత్యన్ గారు ప్రారంభింప బూనినందుకు వారి ధైర్యమును మెచ్చుకొని, పత్రికకు జయము చేకూరగలదని ఆశించిరి. పత్రికలకు కాగితం సప్లయి దొరకకున్నదనియు, ఇంగ్లాండులో వార్తాపత్రికలకు కావలసిన కాగితము సప్లయి యగుచున్నదనియు అదేరీతిని భారతదేశమునకూడా జరుగునటకు ప్రభుత్వము ఏర్పాటు చేయాలని శ్రీ విశ్వనాథయ్యరుగారు చెప్పిరి తంతిపత్రికకు విజయము కొరుతూ మాజీ ప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారిగారు మరికొందరు సందేశములు పంపిరి.

ఆగ్రాలో టర్కీ రాయబారవర్గము

తాజ్‌మహాలు, అక్బరు సమాధుల దర్శించిరి

ఆగ్రా, జనవరి 18 —

టర్కీ పత్రికలప్రతినిధుల వర్గమువారు నేడు ఆగ్రాకు వచ్చిరి. ఆగ్రాజిల్లాలోని ప్రధాన ప్రభుత్వాధికారులు రైల్వేస్టేషనువద్ద వారికి స్వాగతమొసగిరి.

కొత్తగా సేనలో చేరినవారిని, ట్రెయినింగును పొందుతున్నవారిని, ట్రెయినింగు పూర్తికావచ్చిన వారిని కూడ వీరు చూచిరి.

అక్బరుచక్రవర్తి సమాధి

ఆటుపిమ్మట వీరు సికందరా వెళ్లి అక్కడనున్న అక్బరు చక్రవర్తి సమాధిని చూసిరి. వీరందరును యిరువది నిముషములసేపు మౌనముగా ఆ సమాధి ప్రక్కను నిలువబడి అక్బరు చక్రవర్తిపట్ల తమకుగల ఆత్యధికమైన గౌరవమును వెల్లడించిరి.

తరువాత వారు ముత్యముల మసీదును సందర్శించిరి. "మా దేశములో యింతకంటెను మిక్కిలి గొప్పమసీదులు విస్తారముగానే వున్నవి గాని యింత అందమైనమసీదు వక్కటిగూడలేదు" అని వీరిలో వకరనిరి.

తాజుమహాలును చూచుట

ఆటుపిమ్మట వీరు జగద్విఖ్యాతమైన తాజ్‌మహాలును చూసిరి. షాజహాను చక్రవర్తి యిండియాను పరిపాలించిన కాలములోనే సులేమాను అనే సుల్తాను టర్కీదేశమును పరిపాలించెను. తాజుమహాలును చూడగానే మిక్కిలి ప్రఖ్యాతమైన సులేమాను సుల్తాను పరిపాలన వారికి స్మరణకువచ్చినది. ఆగ్రాలో తాజ్‌మహాలు నిర్మించబడినకాలములోనే సులేమాను సుల్తాను టర్కీలో యిస్తాంబూలులో సులేమానియా మసీదును కట్టించెను వీటికి రెంటికిని అత్యధికమైన పోలికకలదని వీరు తెలిపిరి.

నేడురాత్రి వెస్నెలలో వీరు మరివకసారి తాజుమహాలును చూచెదరు.

వీరు నేడు రాత్రి 12 గంటలకు ఆగ్రానుండి ఢిల్లీకి బయలుదేరెదరు.

శ్రీ॥ శే॥ త్రిపురనేని రామస్వామి చౌదరిగారు

గుడివాడ, జనవరి 18:—

శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు గారిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారు విషజ్వరముచే బీడింపబడి జనవరి 16 వ తేదీ శనివారము రాత్రి తెనాలి పురమున స్వగృహమునందు భౌతికశరీరమును విడిచిరని పాఠకులకు జెప్పవలసి వచ్చినందులకు మిక్కిలి చింతిలుచున్నాడను.

కావలెను

ది ట్రాఫికల్ ఇన్సురెన్సు కంపెనీ, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు: న్యూ ఢిల్లీ.)

